# జీవన మకరందం

- జీవితం ఒక ఆశ. జీవించడం ఒక అవకాశం!
- ఈనాటి రచయితలు – వసంతంలోనే పంట కోయాలనుకుంటారు. ఆరాటపడతారు!
- అసంతృప్తే – వ్యక్తికీ – జాతికి అభివృద్ధికి మూలం!
  నువ్వు తృప్తి చెందుతున్నావంటే – అది తిరోగమనమే!
- సాధారణ విషయాలు – సంచలనంగా వుండవు.
- ఇప్పటికీ మనిషికి మింగుడు పడనివి – రెండు – ఒకటి పెళ్లి, రెండు మరణం!
- ఇప్పుడు – చదువు తక్కువ – పని ఎక్కువై పోయింది.
- కొత్త సంవత్సరంలో చేయాలనుకునే నిర్ణయాలు –
  డబ్బులేకుండా ఇచ్చిన బ్యాంక్ చెక్కుల్లాంటివి!
- మనుష్యుల్లో రెండు రకాలుంటారు. ఒకరు సమర్థులు
  – రెండు – ఉపయోగపడేవారు.
  మొదటివారు సామాన్యులు! రెండవరకం మనోహరం!
- పెళ్లికి ప్రేమ ఒక వంక (కారణంగా చెప్తాం) కాని
  రెంటికీ సంబంధం లేదు.



- నువ్వు బాధపడుతుంటేనే జాలి చూపిస్తారు. నువ్వు ఆలోచిస్తుంటే – దయ, కరుణా రెండూ
  దూరమైపోతాయి.
- ఆదర్శాలు ప్రమాదకరం – ఆచరణే ఉత్తమం – దెబ్బలు తగిలినా – బాధలుపడినా!
- జీవితం చాలా ముఖ్యమైనది – దీని గురించి ప్రాముఖ్యమిచ్చి మాట్లాడకూడనిది.
- నిన్ను వదిలిపోయినపుడే అన్నింటి విలువ తెలుస్తుంది – అపుడే నీవు పోగొట్టుకున్న అదృష్టం తెలిసి వస్తుంది.
- వివాదాలు – తర్కాలతో ఏనాడూ ఏకాభిప్రాయం రాదు. ఆదర్శ సమాజానికి ఇది అవసరం లేదు.
- నీ అనుభవం గురించి విచారిస్తుంటే నీవు ముందుకు వెళ్లలేవు.
- మనకు ఎవరు తెలుసు? మనకు మనమే తెలుసా – ఏ సందర్భంలో –
  ఎవరి సన్నిధిలో ఎవరు ఏవిధంగా ప్రవర్తిస్తారో ఎలా చెప్పగలం?